తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

8 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 143

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
8 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 143
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

- చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యయనం
- వర్షాకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ

తరంగాలు హైదరాబాద్,

బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించారు. వీటిని పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. -మిగతా 2 లో




## నేడు యాదాద్రికి సీఎం రేవంత్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- ఉదయం 8:45 గంటలకు ప్రత్యేక పూజలు
- వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం
- మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి -మిగతా 2 లో







## తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ

- డీజీపీ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,

తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్‌పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. -మిగతా 2 లో

11




## 11నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బీజేపీ బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తరంగాలు హైదరాబాద్,

రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా -మిగతా 2 లో



## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

- చిత్తశుద్దితో కృషి చేయాలని అధికారులకు సిఎస్ ఆదేశం

హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై -మిగతా 2 లో

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే



- యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా
- నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా
- మేఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా
- మీడియా సమావేశంలో కేటీఆర్ హాట్ కామెంట్స్

తరంగాలు హైదరాబాద్,

జైలుకు వెళ్లేందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదని బిఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా మీద ఎందుకు కేసులు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ -మిగతా 2 లో



## మధ్యలో నిబంధనలు మార్చరాదు

- ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ
- సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల -మిగతా 2 లో

## మహారాష్ట్రలో హోరాహోరీ


- మోడీ ప్రతిష్టకు సవాల్‌గా ఎన్నికలు
- బలపడుతున్న ఇండియా కూటమి
- ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం
- రాష్ట్రంలో మొత్తం 288 శాసనసభ స్థానాలు 288

తరంగాలు ముంబయి,

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. గతంలో శివసేనను చీల్చి -మిగతా 2 లో

## భుజాలు తడుముకుంటున్న కేటీఆర్

- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



తరంగాలు మహబూబాబాద్,

'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే

(మొదటి తరువాయి)

కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో మీడియాకు చెప్పిందే.. అక్కడ చెబుతా. గవర్నమెంట్‌గా నిర్ణయం తీసుకున్నానని చెబుతాను. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాను. నా మీద కేసులు ఎందుకు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా..? ప్రపంచపటంలో హైదరాబాద్‌ను నిలబెట్టినందుకా..? బెంగళూరును దాటి హైదరాబాద్‌లో ఐటీ ఎగుమతులు పెంచినందుకా..? పారిపోతాయన్న కంపెనీలను కాపాడినందుకా..? దిగ్గజ కంపెనీలకు డ్రీమ్ డెస్టినేషన్‌గా మార్చినందుకా..? కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసినందుకా..? అని సూటిగా ప్రశ్నించారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేడు. నువ్వు ఎన్ని వేషాలు వేసినా.. మేం నిన్ను విడిచిపెట్టం. ఆరు గ్యారెంటీలను వదిలిపెట్టం. అప్పుడప్పుడు నువ్వు గోకినట్టు చేస్తే మేం కూడా వివరణ ఇస్తాం ఎందుకంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇన్ని చెప్పినా కూడా కేసు పెడుతాం అంటే నీ ఇష్టమున్న కేసు పెట్టుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేటీఆర్ టార్గెట్ అని పేపర్లలో రాస్తున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, వడ్ల కొనుగోలు, రైతుబంధు, దళితబంధు, స్కూటీలు ఇచ్చుడు, తులం బంగారం ఇచ్చుడు, గురుకులాలు బాగు చేసే విషయంలో టార్గెట్ ఉండాలి.. టార్గెట్ కేటీఆర్ కాదు. వేస్తే వేసుకో.. నాకేం ఫరక్ పడేది లేదు. ఓ రెండు, మూడు నెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతా అంటే నాకేం అభ్యంతరం లేదు. మంచిగా పోతా.. యోగా గిగా చేసుకోని ట్రిమ్‌గా వస్తా.. పాదయాత్ర ఎక్కుతా. నేను భయపడేటోని కాదు. ఈ ఉడుత ఊపులకు భయపడను. గాసిప్స్ పక్కకు పెట్టి.. గవర్నమెంట్ మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఇకపోతే మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదకు ఏసీబీని పంపే దమ్ముందా..? అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. నీవు మొగోనివే అయితే మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను ఏసీబీ విచారిస్తుందట.. ఏసీబీ ఫుల్ పామ్ తెలుసా రేవంత్ రెడ్డికి.. తెలుసనుకో.. బ్యాగులతో తిరిగినోడికి ఎందుకు తెల్వదు. ఏసీబీ అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. ఏసీబీని కరప్షన్‌కు వ్యతిరేకంగా వాడాలి. ఇందులో కరప్షన్ ఏదుంది.. కాకరకాయ ఏదుంది. నేను అడుగుతున్నా చెప్పు. ఫార్ములా-ఈ రేస్ హైదరాబాద్‌లో ఉండాలని చెప్పి హెచ్‌ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు పంపిన మాట వాస్తవం. దాంట్ల నేను ఏమైనా దాచుకుంటినా..? నాకు ఏమైనా వచ్చాయ..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ రేస్ రద్దుతో హైదరాబాద్‌కు నష్టం కలిగించినా రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బ తీశావు. రేవంత్ రెడ్డిది తెలివితక్కువ నిర్ణయం. ఆగస్టు 25న నరికిండు రేవంత్ రెడ్డి.. 2036 ఒలిపింక్స్‌ను ఇక్కడికి తెస్తడట. ఎంత ఖర్చు అయితదో తెలుసా ఈ సీఎంకు. 2016 ఒలిపింక్స్‌కు రియోలో లక్షా 8 వేల కోట్లు, 2020లో టోక్యోలో 2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు మన బడ్జెట్ అంత. ఈ మొగోడు ఒలింపిక్స్ హైదరాబాద్‌లో పెడుతాడట. 50 కోట్లకే ఒర్రుతుండు. నీ ముఖానికి అయితదా..? అంతర్జాతీయ ప్రమాణాతో ఈవెంట్ నిర్వహించడం తెలుసా..? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. చేతనైతే మెగా ఇంజినీరింగ్ మీద పెట్టు కేసు. సుంకిశాలలో గోడ కూలిపోయింది 80 కోట్లు నష్టం వచ్చింది. దమ్ముంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదికి ఏసీబీని పంపు.. ఈస్టిండియా కంపెనీ అన్నావు కదా..? నీవు మొగోనివి అయితే పంపు.. ఏసీబీ కేసు పెట్టు. అవసరమైతే 50 లక్షలతో దొరికిన బ్యాగ్‌మెన్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. ఇవాళ రేస్ రద్దు చేయడం కారణంగా జరిగిన నష్టానికి రేవంత్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేశాం. మీరు బ్యాడ్ ఇమేజే క్రియేట్ చేస్తున్నాం. హైడ్రా పేరుతో విశ్వనగరం విజన్‌ను దెబ్బతీస్తున్నావ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

(మొదటి తరువాయి)

భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

# మధ్యలో నిబంధనలు మార్చరాదు

(మొదటి తరువాయి)

ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

# మహారాష్ట్రలో హోరాహోరీ

(మొదటి తరువాయి)

దానిని చికాకు పెట్టిన మోడీకి ఇప్పుడు ఈ ఎన్నికలు సవాల్ లాంటివే. శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా...ఫలితం లేదు. అక్కడి ప్రజలు బిజెపి కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఇది స్పష్టం అయ్యింది. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు. ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు,ఒబిసిల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే ప్రాంతాలలో ఆందోళనలు? ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. ఈ ప్రాంతంలో చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్ట్రే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్-ఎన్‌సిపి కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్‌సిపి 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బిజెపికి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవిఎకు 8 సీట్లు లభించాయి.

# భుజాలు తడుముకుంటున్న కెటిఆర్

(మొదటి తరువాయి)

ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు..

# నేడు యాదాద్రికి సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

(మొదటి తరువాయి)

హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హల్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జివం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేం దుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.


# తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ

(మొదటి తరువాయి)

ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్‌ను అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్‌ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్‌డీపీవోగా ఉన్న వీ సురేశ్‌ను హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్‌ను మెదక్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌పర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

# కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

(మొదటి తరువాయి)



గురువారం ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే పక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే పక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.


జననేతకి
జన్మదిన
శుభాకాంక్షలు
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
ఎద్దు సత్యనారయణ
మండల కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
పత్రి భాను ప్రసాద్
మండల యూత్ కాంగ్రెస్ నాయకులు
వర్ధన్నపేట
పోశాల వెంకన్న గౌడ్
జిల్లా కాంగ్రెస్ నాయకులు
కుల్ల యాకాంతం
వర్ధన్నపేట మండల
యువజన కాంగ్రెస్ నాయకులు

# సావాన్న సీడ్ సావా 7501 స్మార్ట్ రైస్ ప్రారంభం






**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఎస్ ఆర్ కె ఫంక్షన్ హాల్ లో సావా 7501స్మార్ట్ రైస్ సీడ్ ను సావా డెవలప్మెంట్ అధికారి దేవేందర్ రాణా రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, సేల్స్ మేనేజర్ సాయి కిరణ్ కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావన్న సీడ్ వారు కొత్త హైబ్రిడ్ దొడ్డు రకంలో స్మార్ట్ రైస్ ఉత్పత్తి సావా 7501 సీడ్ ద్వారా కలిగే ప్రయోజనాలు, అధిక ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా పండించిన పంటకు మద్దతు ధరతో పాటు, ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందని అన్నారు. ఈ సీడ్స్ రైతులు పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలించి నేషనల్ లెవల్ మనిటరింగ్ టీం






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని కూరెళ్ల, రాఘవాపురం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనులను పరిశీలిస్తున్న నేషనల్ లెవల్ మనిటరింగ్ టీం సభ్యులు అర్జున్ యస్, సుహాబ్ యస్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ, మహిళా సంఘము మరియు పెన్షన్లు అమలును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్ , ఇంచార్జి ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి , ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్,టీఏలు మల్లేష్ యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తాజామాజీ సర్పంచ్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు,సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు,నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రజలకు అందుబాటులో ఉంటూ..ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సందర్భంగా సీసీటీవీ కెమెరాల పనితీరు,పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు,డయల్ 100 కాల్ల ప్రతిస్పందన సమయం,డిసి షీట్, సస్పెక్ట్ షీట్లు, ఆస్తి నేరాలలో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు డేటా,ఎన్ బి డబ్ల్యు అమలు,సిసి పిటిషన్లు పెండింగ్ అంశాలను పరిశీలించారు. 5S అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు,వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం,పరిసరాలలో సురక్షితమైన, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్,పోలీస్ స్టేషన్ నిర్వహణ,సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్,బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు?పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# చదువుతోటే ఉజ్వల భవిష్యత్తు.

**-విద్యాభ్యాస పాఠశాలకు రెండు క్వింటాళ్ల బియ్యాన్ని నిత్యావసర వస్తువులను వితరణ అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న సింగరేణి మాజీ కార్మికుడు చింతల కొమరయ్య కుటుంబ సభ్యులు**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం దుర్గం రామచందర్**



**పినపాక/తరంగాలు** చదువుతోటే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని వేరొకరి పురోగతికి సాయం చేసే స్థాయికి ఎదగాలని మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాలవెలుగు) పాఠశాల కు పీకే ఓసి సర్వే విభాగంలో అసిస్టెంట్ చైన్ మెన్ గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన చింతల కొమరయ్య రెండు క్వింటాళ్ల బియ్యాన్ని నిత్యావసర వస్తువులను వితరణగా అందజేసిన కార్యక్రమానికి జిఎం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నతనంలో తను కూడా ఎన్నో కష్టాలను ఒడి దుడుకులను ఎదుర్కొన్నానని చదువుతోటే సింగరేణి సంస్థలో జిఎం స్థాయికి ఎదిగానని ఈ సందర్భంగా తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జీఎం కి ఘన స్వాగతం పలికారు. స్ఫూర్తిదాయక సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన కొమరయ్యను కుటుంబ సభ్యులను జీ ఎం అభినందించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్, సర్వర్ నబీ,సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, చింతల ఆదిత్య, కార్తీక్, పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయిని లు స్వాతి, కావేరి, సిబ్బంది సుజాత రాధా తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి జిల్లా పర్యటను అడ్డుకుంటాం

**-బిఆరేస్వి జిల్లా కొ-ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి**

నేడు(నవంబర్ 8 శుక్రవారం రోజున)యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు విచేస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటను అడ్డుకుంటామని బిఆరేస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న జిల్లాలో ఒక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కూడా మంజూరు చేయలేదని అలాగే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్టకు మంజూరు చేసిన మెడికల్ కాలేజీని సైతం ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గం కొడంగల్ కి తీస్కుళ్తున్న ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ఏమి తెలియదు అన్నట్టు ఉండటం జిల్లా లోని విద్యార్థులను మోసం చేసినట్టే అవుతుంది అని అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబుర్స్మెటంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేసి తర్వాత ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రావాలని,భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్ లో విద్యార్థిని చనిపోతే కనీసం ఫోన్ లో కూడా బాధిత కుటుంబన్ని పరామర్శించని రేవంత్ రెడ్డి రేపు మూసి సుందరికరణ పేరుతో పాదయాత్ర చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎకరాకు 7500/- రైతు భరోసా వేస్తాము అని చెప్పి ఇంతవరకు ఎలాంటి భరోసా లేకుండా రైతులను మోసం చేసిన ఈ మాటల మాంత్రికుడు జిల్లాకి రావటం నిజంగా సిగ్గుచేటు అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బహిరంగ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

**-టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటూ టిపి సిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఆరోపించారు. జీవో 26 తో పాటుగా పలు అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తీన్మార్ మల్లన్న బహిరంగ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ మద్దతుతో గెలిచి పార్టీ పైనే విమర్శలు చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని విషయాన్ని ఆయన ఆలోచించాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడాలనుకుంటే బయటికి వెళ్లి మాట్లాడవచ్చు అని, ఉమ్మడి రాష్ట్రం నుంచి ఒక్క బీసీ కూడా సీఎం కాలేదన్న బాధ తమకు ఉన్నదని , సమయం వచ్చినప్పుడు అయ్యి తీరుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచి బహిరంగంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-నాయకులు కార్యకర్తలతో సహా అందరూ ఆహ్వానితులే**

**-సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నేడు ఎనిమిదో తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరగాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం,కల్లూరు మండలం, తల్లాడ మండలం కలిపి వారికీ తెలియజేయునది,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు ఉదయం 10:30 గంటలకు కల్లూరు పట్టణ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం ఆటో డ్రైవర్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 1300 మందికి నిత్యావసర సరుకులు అందించనున్నట్టు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు. కనుక పెనుబల్లి మండలం, కల్లూరు మండలం, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా,యూత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనీ పుట్టినరోజు వేడుకలు జైకరంగా జరిపించాలన్నారు. పట్టణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి వారి గ్రామాల పట్టణాల్లో గల ఆటో లను వెంట పెట్టుకొని సభా ప్రాంగణముకు చేరుకోవాలన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన

**-మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ :-** నర్సంపేట నియోజకవర్గం బుధరావుపేట గ్రామానికీ చెందిన బత్తిని శ్రీనివాస్- హేమలత దంపతుల పుత్రిక శ్రీవల్లీ ఆదిత్య ల నూతన వస్త్ర, ఫలపుష్కలంకరణ ఒడినింపుట వేడుకకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల పార్టీ అద్యక్షులు,పి ఏ సి ఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మూసి పునర్జీవ యాత్రలో వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి





**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**-మూసి పునర్జీవయాత్ర ఏర్పాట్ల ను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**-మూసి ప్రక్షాళనలో మొదటి అడుగు**

**తరంగాలు ఆలేరు ఆర్సీ:** మూసిప్రక్షాళనకు మొదటి అడుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలో మూసి పరివాహక ప్రాంతంలో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న మూసి పునర్జీవ యాత్రను విజయవతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగెం సమీపంలో ఉన్నటువంటి భీమ లింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించే ప్రాంతాన్ని,అక్కడ జరిగే ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఎనిమిదోవ తేదీ శుక్రవారం ఉదయం 11:00 గంటలకు మూసి ప్రక్షాళన లో మొదటి అడుగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొనాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

## నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరపాటి విజయ్ కుమార్-రమ్యక్రిష్ణ దంపతుల కూతుళ్లు శ్రీరంజనీ, స్వాతికల నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న జఫర్గడ్ పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ & కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జరి రాజు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదేపాక అయోధ్య, అన్నెపు అశోక్, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్ ,కాటం రాజిరెడ్డి ,స్థానిక నాయకులు రాపర్తి రాజ్ కుమార్, నక్క అజయ్, నక్క ప్రభాకర్ వారితో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## స్నేహానికి, ఆదర్శంగా నిలుస్తున్న 10వ తరగతి స్నేహితులు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండలంలోనిస్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ లో చదివిన 2003 10వ తరగతి చదివిన వారు ఒక్క వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి, స్నేహాన్ని మరువకుండా కష్టాలు, భాధలు సంతోషాలలో పాలు పంచుకోవడం జరుగుతోంది. ఈ బ్యాచ్ చెందిన స్టూడెంట్ బండ్ల కృష్ణ వాళ్ళ తండ్రి రాములు 10 రోజుల క్రితం మరణించడం జరిగింది. తదనంతరం జరిగే కార్యక్రమాలకు ఖర్చుల కోసం ఈ గ్రూపులో ఉన్న స్నేహితులు కలిసి 15000 రూపాయలను కృష్ణకు మరియు వారికుటుంబానికి మిత్రులు ఎండ్.ఎండీ . ముజిఫ్ హుద్దిన్, బండ్ల భాస్కర్, రాజు,మ్యకల పోచయ్య, కుల్ల రాజు, బంగారు చిరంజీవి తదితరులు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. స్నేహితులు మాట్లాడుతూ మన గ్రూపులో ఉన్న ఏ స్నేహితుడికి కష్టం వచ్చిన మి వెన్ను తట్టి, మీ వెంట నిలుస్తుంది అని తెలుపడం జరిగింది.

## వివిధ పోలీసు స్టేషన్లలో అధికారుల సిబ్బంది పనితీరును సమీక్షించిన సీపీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ గురువారం రోజు బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## భువనగిరిలో ఆగిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు

**-కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం పర్యటన వెళ్తూ గురువారం రోజు భువనగిరి పట్టణం జగదపూర్ చౌరస్తాలో అకస్మాత్తుగా ఆగడంతో టిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో శాల్వాలతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాపకంగా చేపట్టిన మూసి పునర్జీవ యాత్ర శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న బొల్లెపల్లి నుండి సంగెం భీమలింగం మూసి నది వద్ద చేపడుతున్న పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్ల యాదిరెడ్డి మల్లేశం జహంగీర్ రహిమాన్ మజార్ బాలేశ్వర్ శరత్ యాదవ్ ప్రమోద్ గ్యాస్ చిన్న నర్సిరెడ్డి మహేందర్ ప్రభాకర్ మల్లేష్ అఫ్రోజ్ మెంతంకారు సాయి మణికంత తదితరులు పాల్గొనడం జరిగింది.




# లంబాడి మాతృభాషగా గోర్ బోలి చేర్చాలి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
లంబాడి మాతృభాషగా గోర్ బోలి ని చేర్చాలని దస్రు నాయక్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లంబాడి నాయకుల ఆధ్వర్యంలో లంబాడి జాతి మాతృభాషగా గోర్ బోలిని చేర్చాలని సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగవలసిన కుటుంబ సమగ్ర సర్వే జరుగుతున్న సందర్భంగా యావత్ తెలంగాణలోని లంబాడి తెగ వారు అందరూ మాతృభాషగా గోర్ బోలి నీ చేర్చాలని అన్నారు.అలాగే రాష్ట్రంలో సర్వే చేసి,అధికారులు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో గుగులోత్ వీరు నాయక్, బానోత్ మంగీలాల్,వాంకుడోత్ రవి నాయక్,భూక్య వెంకన్న, ధారావత్ బాలు నాయక్,జరుపుల రాజు, ధరావత్ బుచ్చిబాబు భూక్య అరుణ్,జాటోత్ భాస్కర్ నాయక్, వాంకుడోత్ సుభద్ర, గుగులోత్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన సారగండ్ల నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి సేవ సమితి ఆధ్వర్యంలో 6,000/వేల రూపాయలు మరియు జక్కుల నరసింహ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ 5,000/వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య సింగల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి వలిగొండ మండల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ ఆవుల అంజయ్య నల్ల రామచంద్రం జింకల మల్లేష్ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు నిమ్మల రవికుమార్ నిమ్మల భిక్షం నాయకులు అంజయ్య కసిర బోయిన నరసింహ సుంకి ఆనంద్ మర్రి నాగరాజు సుంకి అజిత్ మీసాల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి మరణం బాధాకరం

**-స్నేహితుని కుటుంబానికి భీమండి మిత్రుల ఆర్థిక సహాయం**
**-రూ.25 వేలు కుమార్తె అంజలి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసిన స్నేహితులు...**



**తరంగాలు/ చెన్నారావుపేట:**
చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చీర బోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.భీమండిలో ఉన్న అజేందర్ మిత్రులు స్నేహితుని మరణవార్త విని దిగ్భ్రాంతికి లోనయ్యారు.భీమండి నుండి వచ్చిన స్నేహితులు స్నేహితుని కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఎంతో ఆప్యాయంగా పలకరించే మిత్రుడు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ కుటుంబానికి ఎంత ఇచ్చినా మా మిత్రుడు లేని లోటు తీర్చలేనిదని అన్నారు.మిత్రుని కుటుంబానికి చేదోడు వాడోడు గా నిలవాలని మిత్రులందరూ కలిసి 25 వేల రూపాయలు అజేందర్ కుమార్తె అంజలి పేరు మీద పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ డిపాజిట్ చేసి స్నేహ బందాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు మేర్గు కుమారస్వామి, యాదగిరి,అందే సత్యం, రాజనాల రాజు,కోడం రాంప్రసాద్,కుమార్ స్వామి, సతీష్ అనిల్,సిహెచ్ వీరస్వామి, పింగిలి రాజు, లతాకుల రాజు,భీమగాని అశోక్,కొయ్యడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాడుదాం.

**-రమావత్ శ్రీరాం నాయక్,తెలంగాణ గిరిజన సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల భవనంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు సభావట్ పాపా నాయక్ అధ్యక్షతన జరిగిన నల్గొండ జిల్లా గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మనాయక్,ఆర్ శ్రీరాం నాయక్ లు హాజరయ్యారు. ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో హడావిడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖ మంత్రిని కూడా నియమించకపోవడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు గిరిజనుల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో కోట్లాదిమంది గిరిజనులను అడవుల నుండి వెళ్లగొట్టి అంబానీ ఆదానీలకు అటవీ సంపదను కట్టబెట్టేందుకు 2023 లో అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికిని ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.ఎర్ర నాయక్, బి.నాగేశ్వరరావు, ఎం.రవి నాయక్, డి .శ్రీను నాయక్, సూర్యాపేట జిల్లా నాయకులు భూక్యా పాండు నాయక్, ఎం బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా నూతన కమిటీ ఎన్నికజిల్లా అధ్యక్షులుగా బాణోత్ నాగేశ్వర్ రావు.జిల్లా కార్యద్శిగా లావుడియా ఎర్రనాయక్. గౌరవ అధ్యక్షులుగా సభావత్ పాపా నాయక్. ఉపాధ్యక్షులుగా ఎం రవి నాయక్, ధీరావత్ శ్రీను నాయక్, రమావత్ హనుమంతు నాయక్. సహాయ కార్యదర్శిలుగా మాలోత్ వినోద్ నాయక్, దేశ్ రామ్ నాయక్, జాటోత్ రవి నాయక్ తో పాటు మొత్త 19 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అభినందనలతో.. లావుడియా ఎర్రానాయక్ నల్గొండ జిల్లా కార్యదర్శి

# బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీసీ బ్యానర్ పై నిరసన


**-మారం శ్రీనివాస్ స్పందన**


**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్‌లో నిర్వహించిన బీసీ గర్జన బహిరంగ సభలో తీన్మార్ మల్లన్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని, ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద అగ్రకులాల వారే ప్రాధాన్యత పొందుతున్నారనే అంశాన్ని చర్చించారు. అయితే ఈ సభలో తీన్మార్ మల్లన్న బీసీలకు అన్యాయాలు జరుగుతున్నాయని ఆందోళన చెందారు ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో బీసీ కుటుంబాలకు చట్టసభలో ఉద్యోగాలలో బిసి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించకపోవడం మరియు ప్రతి విషయంలో అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాల నాయకులను, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాన్ని ఆవేదనకు గురిచేశాయి. మారం శ్రీనివాస్ బీసీ జేఏసీ సభ్యునిగా ఈ అంశంపై స్పందిస్తూ బీసీ గర్జన మహాసభ ద్వారా ప్రభుత్వం దృష్టికి వర్గాల ఆవేదనలను తీసుకురావడమే లక్ష్యమని, బీసీల హక్కులను కాపాడేందుకు ఈ ప్రయత్నం జరిగిందని తెలిపారు. తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు బీసీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తాయి కానీ, అగ్రకులాల పేదల పట్ల వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అయితే, బీసీ సమాజం బీసీ సమస్యలు బీసీ బేనర్‌లోనే ఉద్యమాలను కొనసాగించాలని సూచించారు.తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మిర్యాలగూడలో నిరసన కార్యక్రమాలు బీసీ సోదరుల వారికి పార్టీ పెద్దల గౌరవంగా ఉండటం వలన మల్లన్న వ్యాఖ్యలు బీసీ సోదరులకు బాధ కలిగించవచ్చు,ఈ నిరసన కార్యక్రమాలు బిసి బ్యానర్ కాకుండా వారికి సంబంధించిన పార్టీ బ్యానర్ తో నిరసన కార్యక్రమం చేసుంటే వారికి హోదాతో



పాటు గౌరవంగా ఉండేదని భావిస్తున్నాం. ఒక బీసీ నాయకుడిపై బీసీ సమాజం ఏకమై నిలబడి నిరసన తెలియజేస్తే మీరు రేపటి భవిష్యత్తులో బీసీ ప్రజలకు ఏమని సందేశం ఇస్తారో తెలియజేయాల్సిన బాధ్యత కూడా మీ మీద ఉంది, అని మారం శ్రీనివాస్ పేర్కొన్నారు.బీసీ గర్జన సభ తెలంగాణలో బీసీ సామాజిక వర్గం కోసం రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించబడిన ప్రధాన సంఘటనగా గుర్తించబడింది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు కొంత బాధను కలిగించవచ్చునని అన్నారు, బీసీ సామాజిక వర్గం అగ్రకులాలలోని నిరుపేద కుటుంబాలకు వ్యతిరేకం కాదని గుర్తు చేశారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న మత్స్యాద్రి పుణ్యక్షేత్రం





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోనీ మత్స్యాద్రి కొండపైన బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీమత్స్యాద్రి క్షేత్రంజిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు తేది:10.11.2024 ఆదివారం నుండి 15.11.2024 శుక్రవారం వరకు శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించుటకు తగు ఏర్పాట్లు చేస్తునట్లు కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు తెలిపారు.దేవస్థానంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా సున్నాలు -రంగులు వేసి,కన్నులు మిరమిట్లు గొలిపే విధంగా విధ్యుత్ లైట్ లతో,పూలతో ఆలయాల అలంకరణ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.వివిధ ప్రాంతాల నుండి శ్రీస్వామివారి దర్శనార్ధం విచ్చేసే భక్తుల యొక్క సౌకర్యార్ధం త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు,భక్తులు సేదతీరడానికి గాను చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడమైనది. భక్తుల రవాణా కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. తేది:13.11.2024 బుధవారం అర్చకులు వేదపండితులచే శ్రీమత్స్యగిరిలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించబడును. రూ.1,116/- చెల్లించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన భక్తులకు శ్రీస్వామివారి శేషవస్త్రము, ప్రసాదం కళ్యాణతలంబ్రాలు అందజేయడం జరుగుతుంది.తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడును. ఇంతటి మహత్తర కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని శ్రీస్వామివారి కృపను పొందగలరని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.

# వలిగొండ మండల ప్రజల గోస వినండి సార్

**-తగిన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారాన్ని చూపండి.**

**-సిపిఎం బహిరంగ విజ్ఞప్తి**

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి మూసీ కాలువ వెంట పాదయాత్ర చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి మండల ప్రజల గోస విని తగిన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారాన్ని చూపాలని సిపిఎం మండల కమిటి బహిరంగ విజ్ఞప్తి చేస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ కింది సమస్యలను తీసుకొస్తున్నాం,మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం వెంటనే పూనుకోని కార్యాచరణ ప్రకటించాలని మూసీ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు కేటాయించాలని,భీమలింగం కత్వ వద్ద మరియు ఆసిఫ్ నగర్ కాలువ నెమలి కాల్వ వద్ద ఎస్ టీ పి ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని,అదేవిదంగా బీమలింగం, పొద్దుటూరు మూసీ వంతనలపై,హై లెవల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని,ధర్మారెడ్డి పల్లి కాలువకు ధ్వంసమైన బ్రిడ్జిలను,కల్వర్టులను,తూముల మరమ్మత్తుల కోసంనిధులు కేటాయిం చాలని, బీమలింగంను పర్యాటక కేంద్రంగా మార్చి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బునాది గాని కాలువలోకి గోదావరి జలాలను అందించాలని,గోకారం పహిల్వాన్ పురం గ్రామాల చెరువులను మినీ రిజర్వాయర్లుగా మార్చి గోదావరి జలాలతో నింపాలని,వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను వెంటనే మంజూరు చేయాలని,వలిగొండ పేరుతో బీబీనగర్ కొనసాగుతున్న బాలికల గురుకుల పాఠశాలను వలిగొండకు మార్చి నూతన భవనాలను నిర్మించాలని,ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చి పేద,చిన్న సన్న కారు రైతులు భూనిర్వాసితులు కాకుండా ఆదుకోవాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య ,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి లు ఉన్నారు.



# 2011 సెషన్ గణాంకాల ప్రకారం పూర్తి సర్వే

**-కాజీపేట జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ జి.రవీందర్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించినట్లు కాజీపేట టౌన్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ తెలిపారు.సామాజిక, విద్యా,రాజకీయ,ఉపాధి కుటుంబ సర్వేకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దీన్ని ప్రారంభించినట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 32 డివిజన్‌లలో సేవలందించేందుకు ఎన్యూమరేటర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో 1,7000 కుటుంబాలు పాల్గొంటాయని అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లా ప్లానింగ్ అధికారి గణనను ప్రకటించారు. 769 ఇన్వర్షన్ బ్లాకుల వారీగా సర్వే జరుగుతుందని తెలిపారు.ఒక్కో ఇన్వర్షన్ బ్లాక్‌లో 150 ఇళ్లు ఉన్నట్లు నిర్ధారించారు. చైతన్య డీమ్డ్ కళాశాలలో బిపిటి ద్వారా ఒక ఇన్‌వర్షన్ చొప్పున ఒక



బ్లాక్‌ను ఏర్పాటు చేసి పది ఇన్‌వర్షన్ లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించి శిక్షణ ఇచ్చామన్నారు.ఈ శిక్షణలో, సర్వే సమయంలో వారికి అవసరమైన మెటీరియల్‌ను అందించారు.కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని వివరించారు.ఒక దశలో,మొదటి మూడు రోజులు మొత్తం గృహాల సంఖ్యను లెక్కించి,ఇంటి యజమాని పేరు నమోదు చేయబడి,ఆ ఇంటికి స్టిక్కర్ అతికించబడుతుంది.ఒకే ఇంటి నంబర్‌లో ఎక్కువ కుటుంబాలు ఉంటే ఆ ఇంటి యజమాని పేరుతో స్టిక్కర్లు అతికిస్తామని వివరించారు. ఈ విధంగా 2011 లెక్కల ప్రకారం, ఒక నామినేషన్ బ్లాక్‌లో 150 వరకు సర్వే చేయబడుతుంది. కొన్ని సందర్భాల్లో 175 పైచిలుకు ఉంటే కొత్త బ్లాక్ ఏర్పాటు చేసి మరో ఇన్వర్టర్ ను నియమిస్తారు. దీన్ని మొదటి దశ సర్వేగా పరిగణించాలని సూచించారు. దీన్ని బట్టి తొలి 15 రోజుల్లో జరిగే సర్వే ఆధారంగా ఎంతమంది ఎన్యూమరేటర్లను నియమించాలనేది స్పష్టత వస్తుంది.ఆ తర్వాత 8వ తేదీ 9వ తేదీ ఉదయం స్టిక్కర్లు అతికించిన ఇంటింటికి వెళ్లి ఒక్కో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసి రెండో దశ సర్వేను ప్రారంభిస్తారు. ఇది సమగ్ర కుటుంబ సర్వే డేటాగా పరిగణించబడుతుంది.ఇంటి యజమాని వివరాల ప్రకారం కుటుంబ సభ్యుల వివరాలను సామూహికంగా ధృవీకరించిన ఎన్యుమరేటర్,అతను ఇచ్చిన వివరాలన్నీ సరైనవేనని నిర్ధారించి, చివరకు ఎన్యుమరేటర్ సంతకం చేసిన తర్వాత డేటా ఎంట్రీ జరుగుతుందని వివరించారు.

# ప్రభుత్వ దార్శనీకతకు నిదర్శనమే కులగణన సర్వే..

**-అన్ని వర్గాల,కులాల అభ్యున్నతే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత...**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

భారతదేశం చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టలేని నూతన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిందని,ప్రజలందరు కులగణన సర్వే కు సహకరించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట,62 వ డివిజన్ కాజిపేట చౌరస్తా లో నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సామజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ,కుల సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక వార్డులలో ఏర్పాటు చేసిన సర్వే సిబ్బంది(ఎన్యూమరేటర్ల ) లతో కలిసి నేరుగా ప్రజల ఇంటికి వెళ్లి సర్వే ప్రారంభ స్టికర్స్ అతికించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతు పశ్చిమ



నియోజకవర్గం పరిధిలో మొత్తం సుమారు 72500 (2011 లెక్కల ప్రకారం ) కుటుంబాలకు 527మంది సర్వే అధికారులను ఏర్పాటు చేశామని, 31మంది సూపర్వైజెర్ లను నియమించామని ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు.6వ తేదీ నుంచి 9వ తేదివరకు తోలుత ఆధారలను నమోదు చేసుకుని, సమగ్ర సర్వే కార్యక్రమం చెపాడుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సర్వే రాష్ట్ర ప్రయోజనాలు, విద్య,ఉపాధి, రాబోవు ఎన్నికల్లో అన్ని వర్గాల నాయకులకు రాజకీయంగా సమూచిత స్థానం ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటికి వచ్చిన అధికారికి కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో సమాచారం అందించాలని వెల్లడించారు. ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ప్రతి చెప్పిన విషయాన్నీ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు,జక్కుల రవీందర్, సయ్యద్ విజయ శ్రీ రాజాలి,మాజీ కార్పొరేటర్లు శివశంకర్ , మోహన్ రావు,గుంటి కుమార్ ,సుంచు అశోక్, అధికార ప్రతినిధి md అంకుస్, డివిజన్ అధ్యక్షులు షేక్ అసర్,సంతోష్, సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్,దొంగల కుమార్ పిండి రమేష్ ,భైరబోయిన రమేష్, బొందాలు, సుదీర్,కనుకుంట్ల కృష్ణ,నన్నెబోయిన బాబురావు,శివ రాం, మాచర్ల జయాకర్,భరత్, ఓజ్జా కరుణాకర్, రాము మరియు అధికారులు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,SE ప్రవీణ్ చంద్ర, అడిషనల్ కమిషనర్ జోన,MRO భావ్ సింగ్, అంగన్వాడీ టీచర్స్, ANM, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దిగువ ప్రాంతాలకు డిస్టిబ్యూషన్ పాయింట్ ద్వారా నీటిని విడుదల చేసిన మంత్రులు

తరంగాలు, ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామ సమీపంలో దిగువ ప్రాంతాలకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ధ్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేూరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరై దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగంపల్లి వద్ద సొంత నిధులతో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ద్వారా యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి, ధాతర్ పల్లి, రాళ్ళ జనగామ , మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట, తాళ్ల గూడెం,మైలర్ గూడెం, ఇతర గ్రామాలకు నీరు చేరుతుందని, అదేవిధంగా మండలంలోని జంగంపల్లి, రాళ్ళ జనగామ, ధాతర్ పల్లి, గొల్లగుడిసెలు,



యాదగిగుట్ట, వంగపల్లి, చోల్లేరు, మోటకొండూరు, చాడ, ఆత్మకూరు(ఎం) మండలంలోని బీక్కేరు వాగు వరకు ఈ నీరు చేరుతుంది.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పత్రాన్ని విడుదల చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి.



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో గురువారం రోజు జరిగిన కార్యక్రమంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ ప్రశ్నాపత్రాన్ని ఎంఈఓ కాలేరు యాదగిరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 8,9,10 తరగతి తరగతులకు పరీక్ష నిర్వహించడం జరిగింది.దీని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢనమ్మకాలు, చేతబడులు విడనాడాలని, సైన్స్ తో విద్యార్థులు అభివృద్ధి పథంలో నడిచినప్పుడు గ్రామాలలో ఇలాంటి సంఘటనలు రూపుమాపచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, మరియు ఉపాధ్యాయులు ఆర్ ఏకాంబరం, బి.సత్యనారాయణ, వి.నాగేందర్, ఎం.యకంబ్రం,బాల్ శివ రెడ్డి,ఆర్ బిక్షపతి,ఎం శ్రీనివాస్, రాజేంద్ర చారి,కే.రాములు,రాము, జుబేర్ అల్లి,పార్వతి,కొప్పుల శంకర్,నాగరాజు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మూసి పాదయాత్ర స్థల పరిశీలనలో పాల్గొన్న మంత్రులు ప్రభుత్వ విప్ ఎంపీ ఎమ్మెల్యే

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామం వద్ద మూసి పరివాహ ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శు క్రవారం మధ్యాహ్నం 1.00 గంటల సమయంలో మూసి పునరుజీవన పాదయాత్రను ప్రారంభించడానికి విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు ఆర్ అండ్ బి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసి పునర్జీవన పాదయాత్ర స్థలాన్ని మంత్రివర్యులు ఎంపీ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే,తదితర అధికారులు నాయకులు పరిశీలించడం జరిగింది.రేపు జరగబోయే మూసి పునరు జీవన పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,సీనియర్ నాయకులు బద్ధం సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు,గంగాపురం సతీష్,గరిసే రవి, కంకల కిష్టయ్య బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్, భూమా నాయక్, నరేష్ రెడ్డి కొండూరు భాస్కర్,కొండూరు సాయి,మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలు అధికారులకు ఎవరు డబ్బులు ఇవ్వద్దు

**-సిపిఐ మండల కార్యదర్శి భక్తుల వెంకటేశ్వర్లు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :



తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రభుత్వమే అధికారులతో సర్వే చేపిస్తున్నారు. ఏ ప్రజలు ఒక్కరు కూడా 40 రూపాయలు ఇవ్వద్దని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.రెడ్డిపాలెం గ్రామంలో సర్వే జరిగింది ఆ సర్వేలో ఎవరి దగ్గర కూడా 40 రూపాయలు తీసుకోలేదు ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా సర్వేలు జరుగుతున్నాయి. డబ్బులు ఎక్కడ కూడా సర్వే చేసే అధికారులు తీసుకోలేదని తెలియజేస్తున్నాం.ప్రజలు 40 రూపాయలు ఇవ్వాలా అని ఎవరైనా డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకురండి.అది ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్ళాం సారపాక గాంధీ నగరంలో డప్పుకు సాటింపు వేసి చెబుతున్నారు.అలాంటి అపోహలకు గురి కావద్దన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 42వ వార్డుకు చెందిన జలనీల నాగమణి(21000) మరియు చిలుకూరి భవాని(26000) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, 42వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోమగాని శ్రీనివాస్ పంపిణీ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## గురునాథ్ పెల్లి లోతు కుంట రోడ్డుకు మరమ్మతులు

**-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గురునాథ్ పెల్లి గ్రామం నుండి లోతుకుంటకు వెళ్లే దారిలో,రోడ్డు గుంతలమయం కావడం వలన ఆరోడ్డులో ప్రయాణించే ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న విషయం తెలుసుకున్న.డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆయన సొంత నిధులతో టిప్పర్లను ఏర్పాటు చేయించి ఎర్రమట్టిని గుంతలు ఉన్న ప్రాంతంలో పోయించి జెసిబితో సదును చేయించడం జరిగింది.అక్కడి ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్రాముల కొమురయ్య సంగి రమేష్,తోట వెంకటయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మి గౌడ్ కి పట్టు వస్త్రాలు అందజేత



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:
కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి గురువారం అందజేశారు.ఈ సందర్భంగాసమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం యంగ్ స్టార్ యూత్ నాకు అందే విధంగా చూసిన దుర్గామాతకు,యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,యంగ్ స్టార్ యూత్ సభ్యులు శీలం రాములు,తీగల శ్రీనివాస్,వల్లాల రాజేందర్,వల్లాల శ్రావణ్,వంగ సురేందర్, మెంచు మునేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెయ్యి తడుపుతేనే పని జరుగుద్ది.....

- రైతులంటే అంత చిన్న చూపా....?
- రైతుల నుండి వసూళ్లకు కేరాఫ్ అడ్రస్ గా ఒక్క లైన్మెన్
-విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వసూళ్లకు పాల్పడుతున్న లైన్మెన్ (జె ఎల్)

తరంగాలు /పర్వతగిరి
విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జే ఎల్ వసూళ్లకు పాల్పడుతున్నాడనే సంఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ లైన్మెన్ (జె ఎల్) విశాంత్ రైతుల దగ్గర డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడని చౌటపెల్లి గ్రామానికి చెందిన సూర్నేని దామోదర్ రావు తండ్రి వీరయ్య ఆరోపించారు. దామోదర్ కు సంబంధించిన వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ స్తంభం దాదాపు రెండు నెలల క్రితం ఈదురు గాలులు వర్షాల సమయంలో చెట్టు విరిగిపడి స్తంభం విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని సదరు సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ విశాంత్ ను సంప్రదించాను. విరిగిన పోల్ ప్లేసులో కొత్త ఫోను చేయాలంటే 7000 వరకు డిమాండ్ చేశారు. రైతు దామోదర్ రావు ఆభేరాన్ని కాస్త తగ్గించి 5000 కి కుదుర్చుకున్నారు. విరిగిన పోల్ స్థలంలో కొత్త పోల్ నాటి కేబుల్ లను టైట్ చేయకుండా వేలాడే విధంగా అమర్చి వెళ్లారు. గాల్లో వేలాడుతున్న తీగలను చూసిన రైతు ఇలా ఉన్నా ఏంటి వాటిని టైట్ చేయండి అని అడిగితే అవి మేము ఎందుకు చేస్తాం మీరే చేసుకోవాలని లైన్మెన్ కోపంగా చెబుతున్నారని రైతు అన్నారు. అంతటితో ఆగకుండా 7000 చెప్తే 5000 ఇచ్చావు మిగతా 2000 ఇవ్వాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతు దామోదర్ రావు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రైతు వేడుకున్నారు.

# తెలంగాణ లో జరుగుతున్న సమగ్ర జనకులగణన, భారతదేశ భవిష్యత్తును మార్చుతున్నదా ?

**-తెలంగాణలో జరుగుతున్న సమగ్ర జనకుల గణన భారతదేశ భవిష్యత్తు మార్చబోతుందా**
**-కాంగ్రెస్ కొత్త నినాదం హిసేదార్, భారత దేశ ప్రజలను జాగృతం చేస్తుందా**
**-దోపిడీ కులాల పతనం మొదలైందా, ఇది ఆరంభమే అంటున్న బహుజన మేధావులు**
**-2025 లో జరగబోయే జనగణనలో కుల గణన చేర్చకపోతే భారత దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరగబోతుందా**
**-మరొకసారి బిజెపి దేశంలో అధికారం చేపట్టాలంటే ఆర్ఎస్ఎస్ మార్గదర్శకం చేసిన జనకులగణన తప్పదా**
**-ఓబీసీ నాయకుడిగా మోడీ బహుజన వర్గాలకు న్యాయం చేయబోతున్నాడా**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన ప్రధాన ఎజెండాగా మార్చిన సమగ్ర జనకుల గణన, రాహుల్ గాంధీ జూడో యాత్రలో రాజ్యాంగాన్ని చేత పట్టుకొని హిస్సేదార్ ఎజెండా అని ముందు తీసుకురావడం జరిగింది, అంటే ఈ దేశంలో మెజార్టీ ప్రజలకు ఇన్ని ఏళ్లుగా రావాల్సినటువంటి హక్కులు తమ జనాభా దామాస ప్రకారం దక్కలేదని వారికి ప్రయోజనం కలగాలంటే ఈ దేశంలో జనాభా లెక్కలు జరుగుతున్నప్పుడే కులాల వారిగా లెక్కలు కూడా బయటకు తీయాలని ఎవరు ఎంతమందో లెక్కలు తేల్తే ఆ లెక్కల ప్రకారం వారికి హక్కులను కల్పించాలని వారికి రిజర్వేషన్లను రాజ్యాంగపరంగా కల్పించే బాధ్యత నాది అని రాహుల్ గాంధీ గారు తమ జోడోయాత్రలో గత పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా చెప్పడం జరిగింది, వారి మాటలను సమర్థిస్తూ బహుజన కులాలు అంతా కూడా కాంగ్రెస్ వైపు నిలుచుని కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలిచేందుకు దోహబడ్డారు కానీ అధికారంలోకి రాలేకపోవడం జరిగింది ఆయన రాహుల్ గాంధీ తమ ప్రమాణ స్వీకారం లో కూడా రాజ్యాంగం చేత పట్టుకొని భవిష్యత్తు మొత్తం కూడా రాజ్యాంగం ఇచ్చిన హక్కుల మీద నడిపిస్తామని బిజెపి ఎజెండా ఆర్ఎస్ఎస్ జెండా ఒక్కటేనని కాంగ్రెస్ నూతన ఎజెండా అందరికీ సమాన హక్కులు కల్పించడం అని వారు చెప్పడం జరిగింది పార్లమెంట్ సాక్షిగా వారు జనాభా లెక్కల్లో కులగలను కూడా చేపట్టాలని అంశాన్ని బలంగా వినిపించడం జరిగింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు వారు కామారెడ్డి డిక్లరేషన్ చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటాను కల్పిస్తామని చెప్పడం జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ అంశాన్ని నీరుగాడ్చే ప్రయత్నం చేస్తుంటే బీసీ వాదులు నాయకులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపించి రాహుల్ గాంధీ పైన మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన ఒత్తిడి పెంచడం జరిగింది, ఉద్యమాల వలన మరియు బీసీ ప్రజల ఒత్తిడికి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర జనకుల గణనకు మార్గదర్శకాలు చేసి ప్రత్యేక కమిషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నవంబర్ 5న రాహుల్ గాంధీ గారు హైదరాబాద్ పర్యటించి తెలంగాణ సమగ్ర జనకుల గణన దేశానికి ఆదర్శంగా నిలబోతుందని తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో నిలిచే విధంగా తాము ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. బహుజన కులాల్లో కొత్త ఆశ చిగురించింది చివరికి స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా తమ ప్రాతినిధ్యం పెరగాలని తమ ప్రజల్ని చైతన్యపరిచే విధంగా సమగ్ర కుల జనగణనన లో వార్డు మెంబర్ నుండి మంత్రుల వరకు తమ బాధ్యతగా మన ప్రజల్ని సమగ్ర జన కుల గణనలో పాలుపంచుకునే విధంగా నిజాయితీగా తమ సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేసే విధంగా తోడ్పాటు చేయాలని తద్వారా భవిష్యత్తులో మనకు రావాల్సినటువంటి హక్కులను రిజర్వేషన్లను సాధించుకునే అవకాశం ఉంటుందని, అందరూ ఈ సమగ్ర కుల జనగణన లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను, మరొక అంశం రాహుల్ గాంధీ గారు తమ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే 50% క్యాప్ అనే విధానాన్ని సుప్రీంకోర్టులో అడ్డంకులు సృష్టిస్తున్న సందర్భంగా , రాజ్యాంగ సవరణ ద్వారా ఆ 50% క్యాపిటల్ కూడా ఎత్తివేస్తానని ప్రకటించడం జరిగింది తద్వారా సమగ్ర కుల జన గణన జరిగిన తర్వాత హీస్సేధార్ అంటే బహుజనకు రాలే కాకుండా అప్పర్ క్యాస్ట్ కులాలకు కూడా సమాన హక్కులు రిజర్వేషన్లు దక్కుతాయని జనాభా దామాషా ప్రకారం చిరు ఉద్యోగం నుండి రాష్ట్రపతి వరకు అవకాశాలు అందరికీ వస్తాయని తద్వారా మెజార్టీ ప్రజలకు న్యాయం జరుగుతుందని రాజ్యాంగం ద్వారా మనకు వచ్చే హక్కులను ఎవరు ఆపలేరు అనేది సుస్పష్టం, ఈ సమాజం మార్పు కోసం మొదట అడుగు వేసినటువంటి గౌతమ బుద్ధుడు, జైనుడు, అశోకుడు, చత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి భాయ్ పూలే, చత్రపతి సాహు మహారాజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి మరి ఎంతోమంది మహనీయులు కోరుకున్న సమాజ నిర్మాణానికి ఇది నూతన అడుగులని భావిస్తూ ఇప్పటినుండి మన ప్రజల అప్రమత్తంగా ఉండి మనకు రావాల్సిన వాటాన్ని కోర్టు ద్వారా సాధించే విధంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల మీద నిరంతరం ఒక కన్ను వేసి ఉంచాలని భవిష్యత్తు తరాల కోసం మనం అంటే ఈ తరం త్యాగాలకు సిద్ధపడాలని, పోరాటం వల్ల సాధించలేకపోతే కనీసం ఓటు ద్వారానైనా సాధించే అవకాశం మనకు ఉందని మర్చిపోకుండా అందరూ విధిగా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తద్వారా భవిష్యత్తు ప్రయోజనాలు మన పిల్లలకు దక్కుతాయని ప్రతి ఒక్కరిని వేడుకుంటూ ఈ సమగ్ర జన గణనలో భాగస్వాములై పూర్తి సమాచారాన్ని నిజాయితీగా ఇవ్వాలని కోరుకుంటూ ధన్యవాదాలు. ఆర్టికల్ రాసింది : తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు,రాజకీయ విశ్లేషకుడు,హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్, వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

## పాఠ్యపుస్తకాల డిస్ట్రిక్ట్ మేనేజర్ గా చీకటి వెంకట్రాం నర్సయ్య

తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:



తెలంగాణ ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ మహబూబాబాద్ జిల్లా మేనేజర్ గాచీకటి వెంకట్రాం నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు, జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ కొత్త జగన్మోహన్ రెడ్డి,వద్ద నుండి బాధ్యతలు స్వీకరించారు. కొత్త జగన్మోహన్ రెడ్డి, పదవి విరమణ అనంతరం అట్టి స్థానంలో చీకటి వెంకట్రాం నర్సయ్య, నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ



తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 25వ వార్డులో జనరల్ ఫండ్ కింద పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను గురువారం రోజున భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ప్రారంభించారు. వారితో పాటు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట రమణ, సీనియర్ నాయకులు కాలేదు వినోద్ కుమార్,బచ్చు రాజేంద్రప్రసాద్, ఎండి హైమద్, ఎండి రఫిక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గోకారం నేలపట్ల రోడ్డుకు మరమ్మతులు

**-బిజెపి రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేచంద్రశేఖర్ సౌజన్యంతో**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామం నుండి నేలపట్లకి వెళ్లే గుంతల మాయమైన రోడ్డు మార్గాన్ని తన సొంత నిధులతో మట్టి పోయించిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ గత మూడు సంవత్సరాల నుండి గోకారం నేలపట్లకి పోయే దారిలో గుంతలు ఏర్పడి ప్రజా రవాణాకు ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలగడం జరుగుతుంది.వర్షం వచ్చినప్పుడు ఆ వర్షపు నీటిలో ఉన్న గుంతలు కానరాక బాటసారిలు,ఆ మార్గాన వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరగడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఏలే చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అడిగిన వెంటనే వారు స్పందించి ఆ గుంతలు పూడ్చడానికి అయ్యే ఖర్చు తానే బరిస్తానని చెప్పి వెంటనే పనులు ప్రారంభించడం జరిగింది.అడిగిన వెంటనే పని ప్రారంభించి పూర్తి చేసినందుకు ఆయా గ్రామాల ప్రజలు ఏలే చంద్రశేఖర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోకారం బీజేపీ నాయకులు పబ్బు రమేష్,చేర్క ప్రేమ్ కుమార్,పబ్బు విజయ్,ఏరువ కృష్ణ , చెర్కశీను,ఆకుల శ్రీకాంత్,శీను తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ పార్టీ మన అందరి కుటుంబం

**-అన్ని పట్టణాల్లో,గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయం సాధించాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం, సత్తుపల్లి :** గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం కావాలని డాక్టర్ మట్టా దయానం అన్నారు.సత్తుపల్లి పట్టణం క్యాంప్ ఆఫీస్ సత్తుపల్లి పట్టణం, క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గం లోని 5 మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి,కల్లూరు తల్లాడ మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ సమావేశం లో 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు త్వరలో తెలంగాణ రాష్ట్రం లో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో, ఎంపీటీసీ ఎన్నికల్లో,సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో సొసైటీ ఎన్నికల గురించి గ్రామ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం ఈనెల 8 వ తారీకు శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆ నాడు సత్తుపల్లి నియోజకవర్గం లోని 2500 మంది ఆటో డ్రైవర్ లకు అందించనున్న సేవా కార్యక్రమాలు గురించి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ గ్రామాల్లో,పట్టణాల్లో ఎటువంటి గ్రూపులు లేకుండా అందరు ఏకతాటిపై నడుస్తూ గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు,ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులు చేసుకుంటూ గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని,సర్పంచ్,ఎంపీటీసీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో 100% కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించాలని సూచించారు.త్వరలో మండలాల వారీగా మండల కమిటీలు నియమిస్తామని ఆ కమిటీల ద్వారా మీ గ్రామాల్లో మీ అందరి సూచనలు సహకారంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థుల్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధిష్టానం నిర్ణయిస్తారని తెలియజేశారు.మీ గ్రామాల్లో ఏటువంటి వర్గ విభేదాలు,సొంత లాభాలు చూసుకోకుండా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల్ని ఎన్నుకోవాలని సూచించారు.. ఎటువంటి ఆర్థిక,రాజకీయ అండదండలు ఉన్నంత మాత్రాన సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థుల్ని ఎన్నుకోవడం జరగదు. గ్రామాల వారీగా అభ్యర్థుల సర్వేల ప్రకారం కష్టపడ్డ వారికి సర్పంచ్, ఎంపీటీసీ టికెట్లు ఇవ్వడం జరుగుతుంది. సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆశీస్సులతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ రావడం జరిగింది.సరిగ్గా నేటికీ సంవత్సరం,ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం సత్తుపల్లి నియోజకవర్గంలో అందరూ ఎంతో కృషిచేసి భారీ మెజార్టీతో ఎలాగైతే గెలిపించారో అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల పట్టణాల్లో జరగబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి అని ఆశిస్తున్నాను. 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉన్నాము, ఉంటాము. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులందరికీ సముచిత స్థానం కల్పిస్తాము. ప్రతిరోజు నేను, నా భార్య ఎమ్మెల్యే రాగమయి నిత్యం ప్రజలతోనే ఉంటున్నాము.రోజు ఇద్దరం చేరు ఒకవైపు మండలాలు తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో,ప్రైవేట్ కార్యక్రమాల్లో మీ అందరికీ అందుబాటులో ఉంటున్నాం.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ఇంటింటికి అందే విధంగా, ప్రజలకు తెలిసే విధంగా తెలియజేయండి..మీ గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి సహకరిస్తుంది. ఖమ్మం జిల్లాలోని మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సత్తుపల్లి నియోజకవర్గంలో చేయగలుగుతున్నాం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ కుటుంబం ప్రజల ప్రభుత్వం..ఎటువంటి వర్గాలు లేవు,ఉండవు.8 వ తారీకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మీ గ్రామాల్లో,పట్టణాల్లో పండుగుల ఘనంగా జరుపండి.ఆ రోజు జరగబోయే అన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనండని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి నియోజకవర్గం లోని 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా,యూత్,ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కులగణనను వ్యతిరేకించే రాజకీయ పార్టీల భరతం పడతాం

**-చేసే ప్రభుత్వాలను చేయనీయండి**
**-మీకు చేతనైతే దేశవ్యాప్తంగా జనగణనలో కులగణను చేర్చి కులాల లెక్కలు తీయండి.. లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కులగణనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్బాగ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు వెంటనే అయన క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కుల గణన మొదలుపెడితే, బీజేపీ నాయకులు ఓర్వలేనితనంతో బీసీలను ఇంకా ఓట్లు వేసే యంత్రాలు గాని చూడాలని బిజెపి నేతలు, పూటకొకరు కులగణన పై విషం కక్కుతూ అడ్డుపడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదని. కులగణన ఒక యజ్ఞం లా సాగుతుంటే దానిని రాజకీయ రంగు పులిమి మధ్యంతరంగా అడ్డుకోవాలని చూస్తున్నటువంటి రాజకీయ నాయకులను భరతం పడతామని వారి పార్టీలకు పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు,కులగణన సర్వే బీసీల తలరాతలు మార్చే విధంగా వారి లెక్కలు వారు తెలుసుకునే విధంగా సర్వే కొనసాగుతుంటే కొంతమంది లేనిపోని అబండాలు వేసి ఆ సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నటువంటి రాజకీయ పార్టీల ప్రతినిధులను రాష్ట్ర బహిష్కరణ చేయాల్సి వస్తుందని, మెజారిటీ కులాలకు అధికారం కోసం కులగణన ఉపయోగపడుతుందని వారి పీఠాలు ఎక్కడ కదులుతాయోనని భయపడుతూ లేనిపోని అపోహలు సృష్టిస్తున్నటువంటి రాజకీయ పార్టీలు మెజార్టీ ప్రజలకు రాజకీయ అధికారం దక్కకుండా అన్ని రాజకీయ పార్టీలలోని కొంతమంది పెత్తందారులు దీని అడ్డుకోవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ఎవరిని అడ్డంకులు సృష్టించిన కులగణను ఆగదని దానిని నిర్వహించి మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతామని వారు కోరారు. ఈ




కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ అర్జున్ నరసింహ నాయక్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రెసిడెంట్ ఎడిటర్గా పదోన్నతి పొందిన శ్రీగిరి విజయకుమార్ రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** హైదరాబాద్ లో సాక్షి రెసిడెంట్ ఎడిటర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శ్రీగిరి విజయకుమార్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన బిజెపి నాయకులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఎన్ఆర్ఐ భీమీడి తిరుమల రెడ్డి,మోత్కూరు మండల నాయకులు గుదే మధుసూదన్ యాదవ్, తదితరులు పాల్గొనడం



# అంగన్వాడి సెంటర్ 3.లో అన్నప్రాసన దివాస్ కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం సెంటర్ 3లో అన్నప్రాసన్న దివాస్ ప్రోగ్రాం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్అనిత హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, చిన్న పిల్లలకు ఆరు నెలల వరకు తల్లీ పాలే పెట్టాలని తరువాత అన్నం తినిపించాలని వారు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి ఏం రాజశేఖర్, అంగన్వాడి టీచర్ రాజమణి, ఆయా వినోదం, పిల్ల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు నందు గల ఎస్వీ ఫంక్షన్ హాల్లో రావులపెంట గ్రామ వాస్తవ్యులు గిన్న శ్రీనివాసరెడ్డి అడ్వకేట్ కూతురి వివాహం అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుమ జరిగింది. లిఇట్టి వివాహ వేడుకకు స్థానిక సంస్థల నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి.కోటిరెడ్డి మరియు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి మిర్యాలగూడ తాజా మాజీ ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.వారి వెంట డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ రైతుబంధు సమితి జిల్లా కమిటీ మెంబర్ చవుగాని బిక్షం గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రాములు గౌడ్ తదితరులు ఉన్నారు..

# సత్తుపల్లి వంద పడకల ఆసుపత్రి సర్వం సిద్దం

**-ప్రారంభోత్సవమే తరువాత భాగం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సత్తుపల్లిలో వంద పడకల ఆస్పత్రి ప్రారంభానికి సిద్ధమైంది. గత 46 ఏండ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వస్తున్న ఈ ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయగా రూ.34 కోట్ల వ్యయంలో పున:నిర్మాణ పనులు చేపట్టారు.ఆస్పత్రిని 1,28356 చదరపు అడుగుల విస్తీర్ణంలో.. మూడు అంతస్తుల్లో నిర్మాణం చేపట్టారు.ఇందులో ఐదు ఆపరేషన్ థియేటర్లు,19వార్డుల విభాగాలు,5 ఐసీసీయూ బెడ్స్,98 నార్మల్ బెడ్స్తో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 100 మందికి ఒకేసారి ఆక్సిజన్ అందించేలా ఏర్పాటు చేశారు.ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేలా అత్యాధునిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా ఆస్పత్రిని తీర్చిదిద్దారు. మిగిలిపోయిన పనులను వేగంగా పూర్తి చేస్తూ..ప్రారంభానికి ముస్తాబు అవుతుంది.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మరి పాక నరసింహ కుటుంబాన్ని బిఆరెస్ పార్టీ గ్రామశాఖ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ 5000/- ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగరి మైసయ్య, ప్రధాన కార్యదర్శి గదగాని ముత్యం, బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,జిల్లా నాయకులు కాంభోజు భానుప్రకాష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నూనెముంతల విజయ్ కుమార్, ఆకిరెడ్డి శ్రవణ్, పోరెండ్ల శెట్టియ్య, శంకరయ్య, ఫకీర్ ఉద్దీన్ , అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ..

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఈ నెల మూడో తారీఖున మిర్యాలగూడలో జరిగిన బిసి గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన మంత్రుల పైన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి మంత్రులు ఎమ్మెల్యేలు మల్లన్న గెలుపు కోసం తీవ్రంగా కష్టపడి గెలిపిస్తే అటువంటి పార్టీ పైన మంత్రులపైన ఎమ్మెల్యేల పైన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదు అని తెలిపారు. ఇక్కడ కుల మతాల కతీతంగా అన్నదమ్ముల కలిసి ఉంటున్న పరిస్థితుల్లో రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరైనది కాదన్నారు. మన కులాన్ని చైతన్యం చేయాలి గాని ఎదుటి కులం వారిని కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సరైన పద్ధతి కాదని అలాంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగరాల కిరణ్, పానుగోతు మల్సూర్, ఇస్లావత్ కృష్ణ, కుక్కల సురేష్, ధీరావత్ లింగా నాయక్, దైద సురేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుర్మార్గ మోడీ పాలనను పారదోరాలి










**-6 గ్యారంటీలను అమలు చేయాలి**

**-పట్టణ మహాసభలో జూలకంటి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయకంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13 వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్ప చెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, ఆదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మోసి ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను తప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలుగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేతం కు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**-సిసిఐ తేమ శాతం నిబంధనలు ఎత్తివేయాలి**

**-పత్తి రైతులకు మద్దతు ధర లభించే విధం గా మంత్రి తుమ్మల కృషి చేయాలి**

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని,ఈ నామ్ పేరుతో జెండా పాట లేకుండా పత్తి కొనుగోలు తో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని,సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తి మార్కెట్ లో కొనుగోలు జరుగుతున్న తీరు ను రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని



సుదర్శన్,రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకోర మద్దతు ధర క్వింటాలకు రూ 7521 కూడా లభించే పరిస్థితి లేదని అన్నారు,6700 నుంచి 5000 లోపు పత్తి కొనుగోలు ఖమ్మం మార్కెట్లో జరుగుతుంది అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తేమ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయి అని తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు.కొనుగోలు సమయం లో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయం కు కోత పెట్టి రైతులు నష్టం చేయడం పై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి అమ్మకం లో రైతులు నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు,ఎర్రా శ్రీనివాసరావు, తాళ్ళపల్లి కృష్ణ, శీలం నరసింహారావు,ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా,సుదర్శన్ రెడ్డి, చెరకు మల్లి కుటుంబరావు,కోల్లేటి ఉపేందర్, బోడేపూడి వీరభద్రం,పాపినేని రాం నర్సయ్య,బండారు యాకయ్య, హిమం,తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ


**-తోటి వారికి తోడ్పాడటం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తి సామాజిక సేవను అలవర్చుకొని తోటి వారికి సహాయం చేయడంలో ముందుకు రావాలని బియ్యం వ్యాపారి గుంటూరు చంద్రశేఖర్ అన్నారు. తమ తండ్రి గుంటూరు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం తన సోదరులు గుంటూరు శ్రీనివాస్, రామ్మోహన్లతో, అమ్మ అరుణ లతో కలిసి ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పి క్యాంప్ లోని 150 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, యన్ యస్పి క్యాంపు పోస్టాఫీస్ ,మెయిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద మొత్తం 4 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుంటూరు సోదరులు శ్రీనివాస్, రాంమోహన్,ఆంజనేయులు ప్రధానోపాధ్యాయులు బాస్యనాయక్, సుదర్శన్ రెడ్డి, జానయ్య, ఆదిలక్ష్మి, వెంకట లక్ష్మి, బూలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్ చదువుతూ కూలి పనికి



**-మనసు చలించిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్**

**-చదువులమ్మ తల్లికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఎంబీబీఎస్ సీటు సాయం కోసం ఎదురుచూస్తున్న చదువుల తల్లి గౌతమి కి అండగా పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా



సురేష్ నాయక్ అండగా నిలబడ్డారు.మూడేళ్ల వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయింది గౌతమి.వృద్ధులైన తాత నానమ్మలు చేరదీసినప్పటికీ తొలగని ఆర్థిక ఇబ్బందులు, అయినా సరే వెనక్కి తగ్గేది లేదని,వెక్కిరించిన సమాజాన్ని ధీటుగా ఎదుర్కొంటూ దీక్షతో చదువుల్లోకి అడుగు పెట్టింది.డాక్టర్ కావాలనే ఒకే ఒక లక్ష్యంతో ముందుకు సాగింది.దీనికోసం కూలి పనులకు వెళ్ళింది కూలి పనులు చేసింది.చదువుల కోసం నిద్రలేమి రాత్రులను గడిపింది.చివరికి డాక్టర్ కావాలనే లక్ష్యంతో తొలి ప్రయత్నంగా నీట్ పరీక్షకు హాజరై దంత వైద్య కళాశాలలో సీటు పొందింది.రేయింబవళ్లు కష్టపడి చదువుతూ...మళ్లీ నీట్ పరీక్షకు హాజరైంది.ఈ మేరకు 507 మార్కులు పొంది మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కష్టానికి ఫలితం దక్కినట్లుగా అందరూ సంతోషపడ్డప్పటికీ చదువు కోసం వెళదామంటే ఆర్థిక సమస్యలు గుదిబండల మారాయి. పుస్తకాలు, దుస్తులు, ఫీజులకు డబ్బులు లేక ఎప్పటిలాగే తాత,నానమ్మలతో కలిసి కూలి పనులకు వెళుతోంది.ప్రతి ఏటా 1 లక్ష 50 వేలు ఉంటేనే ఆమె చదువుకోగలుగుతుంది. వీటి కోసం దాతలను ఆమె అభ్యర్థిస్తోంది.తన లక్ష్యానికి ఆర్థిక సహాయాలు అందించండి అంటూ వేడుకుంటుంది గౌతమి.ఈ విషయాన్ని కే ఎస్ పి జి సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాట్సాప్ గ్రూప్ ద్వారా పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగ వెంటనే స్పందించి చదువులమ్మ తల్లి కి 10000 ఆర్థికసాయం ఫోన్ పే ద్వారా అందించడం జరిగింది.సురేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లిన కేఎస్ పీజీ సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాట్సాప్ గ్రూప్ వారికి పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన



**తరంగాలు/ చెన్నారావుపేట:**

ఓసిటీ,వరంగల్ లో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జి ఎఫ్ ఐ)అండర్ 17 ఖోఖో బాల బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 8,9,10వ తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు. విద్యార్థి కీర్తనను,ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని హెచ్ ఎం జయ మరియు ఉపాధ్యాయులు ఎస్ సునీత,పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, కె.మాధవి,వర్ధెల్లి సతీష్ కుమార్,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# ఆటం బాంబులే పేలుతాయి





**-ప్రజా ధనాన్ని మెక్కిన వారికి చట్టంలో శిక్ష తప్పదు**

**-ఇందిరమ్మ రాజ్యంతోనే మార్పు సాధ్యం**

**-27 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ**


**-అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నాం**

**-రూ. 52.34 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**



తరంగాలు ప్రతినిధి/ వరంగల్:

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం రాయపర్తి,వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ వీఫ్ డాక్టర్ రామచంద్ర నాయక్,వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి సుమారు రూ. 52.34 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామం నుండి అన్నారం షరీఫ్ వరకు 7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభ వద్ద సుమారు 50.84 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.అందులో అమృత్ 2.0 పథకం కింద 34.08 కోట్ల రూపాయల వ్యయంతో వర్ధన్నపేట మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారు.ఇల్లంద నుండి జగ్గయ్య గూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు,చెన్నారం నుండి ఆశాలపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు,సిఎస్ఆర్ కింద వర్ధన్నపేట సిహెచ్ సి హాస్పిటల్ అభివృద్ధి పనులకు,చెన్నారం నుండి పంథిని అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజా ధనాన్ని విదేశాలలో ఉంటున్న తమ బందువులకు,అనుచరులకు ట్రాన్స్ఫర్ చేసి మెక్కిన వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష పడక తప్పదని పొంగులేటి దీపావళి బాంబులు తుస్సు బాంబులు అయ్యాయని అంటున్న వారికి త్వరలోనే తుస్సు బాంబులు,నాటు బాంబులు,లక్ష్మి బాంబులు కాదు ఆటం బాంబులే పేలుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని,గత పదేళ్లలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 11 నెలల్లో చేసి చూపించామన్నారు.చెప్పిన అంశాలతో పాటు చెప్పని అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 7.19 లక్షల కోట్ల అప్పు ఉన్నను ముఖ్యమంత్రి సారథ్యంలో దృఢ సంకల్పంతో ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా రైతునే రాజు చేయాలని సంకల్పంతో అర్హులైన రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి,27 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని,ఇంకనూ మిగిలి ఉన్న రూ. 13 వేల కోట్లు డిసెంబర్ చివరిలోగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని దానికి తోడుగా అర్హులైన మరో రెండు మూడు వందల మంది రైతులను రుణమాఫీ చేస్తామన్నారు.రైతు బంధును కూడా ప్రభుత్వం త్వరలోనే అర్హులకు అందజేస్తుందని మంత్రి తెలిపారు.గడిచిన 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో లక్ష 52 వేల ఇల్లు మంజూరు కాగా 87 మాత్రమే నిర్మించారని మిగిలిన 65 వేల ఇల్లు మొండి గోడలతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని,వాటిని ఇందిరమ్మ ప్రభుత్వం తర్వాత నిర్మించి అర్హులకు అందజేయడం జరిగిందన్నారు.20 లక్షల గృహాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులకు అందజేస్తామన్నారు.సన్న రకం వడ్లకు రైతులకు క్వింటాలు 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వ ప్రతి సంక్షేమ ఫలాలు ఆ కార్డు ఆధారంగానే అందజేస్తామని మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నాను ఇచ్చిన హామీల్లో కొన్నిటిని అమలు చేశామని మిగిలిన వాటిని కూడా తూచా తప్పకుండా వేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు.స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కోరిన విధంగా చెరువు బండ్,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది ఔట్ పేషెంట్ వస్తారని కోరిన మేరకు హాస్పిటల్ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా నియమింపబడిన వర్ధన్నపెట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించి మంత్రి,ఎమ్మెల్యేలు సన్మానించారు.









-రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఆసరాగా ఉంటూ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని,ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం పెంచామన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం లో అధిక తండాలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు.

-వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ

తాను డాక్టర్ గా పనిచేసిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది అవుట్ పేషెంట్ వస్తారని, 24 గంటలు ఆసుపత్రి పని చేసేలా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

-ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ

అమృత్ 2.0 పథకం అభివృద్ధి పనుల ద్వారా నగరానికి మంచినీటి సమస్య తీరుతుందని అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి పొంగులేటి విశేష కృషి కారణంగా త్వరలో ఎయిర్ పోర్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పంచాయతీరాజ్,మిషన్ భగీరథ,నీటిపారుదల, వైద్య ఆరోగ్య సంబందిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా ధనం దుర్వినియోగం





**-దయనీయంగా మారిన స్మశాన వాటికలు**
**-ప్రజాధనం అంటే అంత చులకనా....?**
**-జేబులు నింపుకోవడమే లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లు**
**-అధికారులు కాంట్రాక్టర్ల పై చర్యలు ఎందుకు తీసుకోరు?**
**-శిధిలావస్థకు చేరిన స్మశాన వాటికల శాపం ఎవరికి?**





**తరంగాలు/ పర్వతగిరి:** కాంట్రాక్టర్లు తమ జేబులు నింపుకోవడమే లక్ష్యంగా వ్యవహరించి స్మశాన వాటికల నిర్మాణంలో ఎన్నో అవకతవకలకు పాల్పడి ప్రజాదనాన్ని దుర్వినియోగం చేశారని,కాంట్రాక్టర్లు,అధికారులు కుమ్మకై పూర్తి నాణ్యతా లోపంతో పనులు చేసి చేతులు దులుపుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో స్మశాన వాటికల పరిస్థితి దయనీయకంగా మారింది, గత బిఆరెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిన ప్రజాధనం అంతా ఇంత కాదు,అధికారులు కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ప్రజాధనాన్ని వృధాగా లక్షల రూపాయలను కొల్లగొట్టడం వల్ల నిరుపయోగంగా స్మశానవాటికల పరిస్థితి మారింది. గత 10 సంవత్సరాలలో నిర్మించిన స్మశాన వాటికలను ఒక్కసారి కూడా ఉపయోగించే పరిస్థితిలో లేవు,కేవలం మందుబాబులకు అడ్డాగా లక్షల రూపాయలతో నిర్మించిన దర్వాజాలు తలుపులు తెరుచుకుని తుప్పు పట్టి దయనీయగా మారిన పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. అదేవిధంగా పర్వతగిరి మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది.జమాల్ పురం గ్రామంలోని స్మశాన వాటిక పరిస్థితి ప్రజాధనం దుర్వినియోగం, ప్రజాధనాన్ని లక్షల రూపాయలను కేవలం అనామకులుగా నిర్మించిన దర్వాజాలు, గోడలకు బిగించిన తలుపులను చూస్తే ప్రజాధనం ఎంత వృధా అయిందో తెలుస్తుంది. స్మశాన వాటికను చుస్తే పిచ్చిమొక్కలతో దర్శనమిస్తోంది. నిర్మించిన కాంట్రాక్టర్లు వేల కోట్ల రూపాయలను దండుకున్నటువంటి పరిస్థితి గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితిలో వేల కోట్ల రూపాయల వైన్ షాపుల కాంట్రాక్టర్లను కొల్లగొట్టి ఖజానా ఖాళీ కావడం జరిగింది. దానితో ప్రస్తుతం ఉన్నటువంటి ప్రజా ప్రభుత్వ పరిపాలన నిర్మాణ క్రమంలో ఉన్న ఏ ఒక్క స్మశాన వాటిక,రోడ్లు సదుపాయాలు రుణాలు,బ్యాంకులు విధానాన్ని కూడా మార్చలేనటువంటి పరిస్థితిలో పాలన కొనసాగింది నిర్మాణంలో ఉండి నిర్మాణం పూర్తైన స్మశాన వాటికల పైన ప్రతి ఒక్కదానిపైన ఖజానాలు ఎంత కొల్లకొట్టారో ప్రజాధనాన్ని ఎన్ని విధాలుగా వృధా చేశారో ,దండుకున్నారో డబ్బులను తెలియజేయాల్సిందిగా ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విధానంను కోరనైనది. ఎంక్వయిరీ నిర్వహిస్తే తప్ప ప్రజాధనం ఎంత మొత్తంలో వృధా అయ్యింది, కాంట్రాక్టర్లు ఎంత మొత్తంలో కొల్లగొట్టారు అన్నది తెలుస్తుందని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ప్రభుత్వంలోనైనా స్మశాన వాటికలకు పూర్వ వైభవం తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన జీవన్ నాయక్




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా కు చెందిన బానోత్ రాణి ప్రవీణ్ లకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకి గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య జీవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బానోతూ ఈర్య, బానోతూ శ్రీను,బానోతూ సురేష్, బానోతూ లాలు, భూక్యా సుధీర్,గుగులోతు బాసు, తదిపరులు ఉన్నారు.

## నెక్కొండ పోలీస్ స్టేషనను తనిఖీ చేసిన డీసీపీ




**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :** వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం ఫిర్యాదులను పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని సూచించారు.ఈ తనిఖీల్లో ఎస్సై మహేందర్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మామునూరు విమానాశ్రయానికి మహర్దశ





**-నెరవేరనున్న ఓరుగల్లు వాసుల గగనయానం కల**
**-అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ గా మామునూరు**
**-ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు**
**-వరంగల్ ఎయిర్ పోర్టును తేవడంలో విశేష కృషి చేసిన సీఎం రేవంత్**
**-రెండవ రాజధానిగా వరంగల్ అభివృద్ధి చేయడమే లక్ష్యం**
**-ఎయిర్ పోర్ట్ సర్వీసులను వీలైనంత త్వరగా ప్రారంభం**
**-ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే ప్రగతిలో దూసుకుపోనున్న వరంగల్**
**-యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి**
**-ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూములు అప్పగించేందుకు అంగీకరించిన రైతులకు ధన్యవాదాలు**
**-ఎయిర్ పోర్ట్ కు భూసేకరణ నిమిత్తం రైతులు, స్థానికులతో చర్చించిన మంత్రి కొండా సురేఖ**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మామునూరు విమానాశ్రయం తీసుకురావడం కోసం సీఎం రేవంత్ రెడ్డి విశేష కృషి చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా గాడిపల్లి,గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావలసిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడారు.ఎయిర్ పోర్ట్ వస్తే స్థానిక ప్రజల జీవితాలు ఎలా మెరుగుపడతాయో సోదాహరణంగా వివరించి, వారిని ఒప్పించారు.ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు తమ అమూల్యమైన భూములు అప్పగిస్తున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.భూమి కోల్పోతున్న 233 మంది రైతులు,ప్లాట్ ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఇతర భూమి కేటాయించి,వారు కోరిన విధంగా మౌలిక సదుపాయలైన రహదారులు,డ్రైనేజీ,విద్యుత్, ఇతర సదుపాయాలను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉందని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి స్పష్టం చేశారు.యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప తోపాటు,భద్రకాళి 1000 స్తంభాల ఆలయం,వరంగల్ కోట కాకతీయ కట్టడాలు,మెగా టెక్స్ టైల్ పార్క్ అవసరాలు,భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రయాణికుల సర్వీసులతోపాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్టు అభివృద్ధి చేస్తామన్నారు.

హైదరాబాద్ విమానాశ్రయానికి 150 కి.మీల దూరంలో మరో వాణిజ్య విమానాశ్రయం ఏర్పాటు నిబంధనల మేరకు కుదరదని చెప్పినా,సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని,జిఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు.

**భూములు అప్పగించేందుకు అంగీకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సురేఖ**

ఎయిర్ పోర్టు ఏర్పాటుకు భూములు అప్పగించేందుకు ఒప్పుకున్న రైతులు,స్థానిక ప్రజలకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించేందుకు కావలసిన నిధులు,రైతులకు కేటాయించే స్థలాలను పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేసి మౌలిక సదుపాయాల కల్పనకు,పరిహారం చెల్లింపుకు సమగ్ర నివేదికను రూపొందించి మంజూరి నిమిత్తం ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి సురేఖ ఆదేశించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ చారితాత్మక వరంగల్ నగరాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయుటకు ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని ముఖ్యంగా విమానాశ్రయం ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకొంటున్నారని అన్నారు.ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా సరైన రవాణా వ్యవస్థ ఉండాలని,విమానాశ్రయం ఏర్పాటుతో వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.దీనితోపాటు నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్ల ఏర్పాటు జరుగుతున్నదని అన్నారు.విమానాశ్రయం ఏర్పాటుకు రైతులు అమూల్యమైన భూమిని త్యాగం చేయడం సంతోషదాయకమని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ద్వారా కావలసిన నిధులు మంత్రి కొండా సురేఖతో కలసి మంజూరు చేయిస్తామని అన్నారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్నారు.విమానాశ్రయం,రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్,నగర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుతో అభివృద్ధిలో వరంగల్ రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు.ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కావడం తలమానికమన్నారు.సహకరించి ఏర్పాటు ఏర్పాటుకు భూములప్పగిస్తున్న రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ,భూములు కోల్పోతున్న వారికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చూసుకుంటుందని ఆన్నారు.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విమానాశ్రయం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించి భూములను ఇస్తున్న రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధిలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంతృప్తి పరిచి వారి అంగీకారం మేరకు ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారని చెప్పారు. మంత్రి కొండ సురేఖ సారధ్యంలో రైతులు సహకరించి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి తమ భూములను ఇస్తున్న రైతులకు సరైన న్యాయం జరిగేలా మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు.